నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH


www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 సంచిక: 295 | బుధవారం,18 మార్చ్ 2026 | పేజీలు - 8 వెల : 3/-











## ఎగనామాలు.. పంగనామాలు!

### ఇదేనా ఇందిరమ్మ రాజ్యం

- టీమిండియా టీ20 వరల్డ్ కప్ గెలిచింది..
- కాంగ్రెస్ 420 వరల్డ్ కప్ గెలుస్తుంది..
- రేవంత్‌ది డిజాస్టర్ పాలన
- ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు విధానం
- ముఖ్యమంత్రి తొలి సంతకానికి జీరో వ్యాల్యూ
- కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులకు, డిక్లరేషన్లకు విలువేదీ
- ఆరు గ్యారెంటీల దరఖాస్తులన్నీ ఎమయ్యాయి
- సర్కారు తీరుపై అసెంబ్లీలో కేటీఆర్ మండిపాటు

4

ఉగాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులు ఏవి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు.

వాస్తవ తెలంగాణ:

# కేటీఆర్.. VS మంత్రులు

### ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన మాజీ మంత్రి

- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంలో మాటల తూటాలు
- ఎందుకు ధన్యవాదాలు చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీత..
- ఘాటుగా కౌంటరిచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- రేవంత్ ఢిల్లీ టూర్‌పై కేటీ రామారావు రుసరుసలు
- నిధుల కోసం ఎన్నిసార్లైనా హస్తినకు వెళ్తామన్న మంత్రి దుద్దిళ్ల
- మహిళలకు ₹57 వేల కోట్ల రుణాలిచ్చామన్న డిప్యూటీ సీఎం భట్టి
- రికార్డులు చూపితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న కేటీఆర్

4

ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి? ఎందుకు చెప్పాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ, గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టారో చెప్పాలన్నారు.

## డ్రగ్స్ టెస్టుకు మేము రెడీ

### కేసీఆర్, కేటీఆర్ వస్తారా ?

- సీఎం రేవంత్‌తో సహా అందరం సిద్ధం.. మండలిలో మహేష్ గౌడ్ చాలెంజ్
- డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మారుస్తున్నం.. అందరికీ ఆదర్శంగా ఉండేందుకు చర్యలు
- మండలిలో డ్రగ్స్ కేసు.. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల దాడి
- సభలో లేని వ్యక్తి మీద అనుచిత వ్యాఖ్యలొద్దు.. హుందాతనాన్ని కాపాడాలన్న సభ్యులు
- సారీ చెప్పి.. వ్యాఖ్యలను ఉపసంహరించుకున్న మహేష్‌గౌడ్

2



మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు అంశంపై శాసనమండలిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. డ్రగ్స్ వ్యవహారంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. టీపీసీసీ చీఫ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నేతలకు బహిరంగ సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా డ్రగ్ టెస్టుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తొలి డ్రగ్స్ టెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి చేయించుకుంటారని అన్నారు.

వాస్తవ తెలంగాణ:

## గ్యాస్ కొరతపై భోపాల్‌లో కాంగ్రెస్ నేతల నిరసనలు



భోపాల్ :**వాస్తవ తెలంగాణ:**ఎల్‌పిజి సిలిండర్ల కొరతకు నిరసనగా మధ్యప్రదేశ్ కాంగ్రెస్ భోపాల్‌లో మంగళవారం ఆందోళనలు చేపట్టింది. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్, స్మృతి ఇరానీ చిత్రమున్న ప్లకార్డుల్ని పట్టుకుని నిరసన తెలిపారు. ప్రస్తుతం గ్యాస్ కొరత వల్ల నడపలేక గోవిందపుర ప్రాంతంలో దుకాణాదారులు దుకాణాల్ని మూసివేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు తోపుడు బండ్లపై బొగ్గును తెచ్చి.. 5 కేజీల బొగ్గు ప్యాకెట్‌ను దుకాణాదారులకు పంపిణీ చేశారు. కాగా, ఈ నిరసనల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత రవీంద్ర సాహు జుమర్వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'నేడు దేశవ్యాప్తంగా ఎల్‌పిజి సిలిండర్ల కోసం క్యూలు కడుతున్నారు. గతంలో పది సంవత్సరాల క్రితం పెద్ద నోట్ల రద్దు సమయంలో మనం క్యూలలో నిలబడ్డాము. ఆ తర్వాత మళ్లీ కోవిడ్ మహమ్మారి సమయంలో రెమ్డెసివిర్ ఇంజెక్షన్ల కోసం క్యూలలో నిలబడాల్సి వచ్చింది. ఇప్పుడు గతంలో మాదిరి మరోసారి ప్రజలు గ్యాస్ సిలిండర్ల కోసం బారులు తీరుతున్నారు. ఈ కష్టకాలంలో మేము ప్రజలకు అండగా ఉంటాము. ఎల్లప్పుడూ ఉంటామని హామీ ఇస్తున్నాను' అని అన్నారు. అలాగే గ్యాస్ కొరత వల్ల నేడు దుకాణాదరులు నడపలేక వాటిని మూసివేశారు. అయితే ఇలాంటి సమయంలో దుకాణాదారులకి ఐదు కేజీల బొగ్గు ప్యాకెట్లు ఇచ్చి వారి జీవనోపాధిని వదులుకోవద్దని చెప్పాను. ఒకవేళ మహిళలకు కూడా సిలిండర్లు లభించకపోతే వారికి కూడా బొగ్గును అందిస్తాము' అని ఆయన హామీనిచ్చారు.

## 19 కిలోల గంజాయి సీజ్ -- నిందితుడు అరెస్ట్



కందుకూరు: **వాస్తవ తెలంగాణ:** ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలంలో గంజాయి అక్రమ రవాణా కేసును పోలీసులు ఛేదించారు. మంగళవారం కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం విలేకరులకు కేసు వివరాలను తెలిపారు. అక్రమ గంజాయి రవాణా ఘటనలో 19 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఒక నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

## ఓంకార్ గొప్ప నాయకుడు.. ఆయన సేవలు మరువలేనివి: మంత్రి సీతక్క




హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ:** రవీంద్ర భారతిలో మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ఓంకార్ ఉన్నత విలువలు కలిగిన నాయకుడని, ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర విశేషమని గుర్తుచేశారు. అండర్ గ్రౌండ్ నుంచి ఓవర్ గ్రౌండ్ వరకు ఆయన సాగించిన పోరాటం అపార అనుభవాన్ని అందించిందని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో కూడా ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నానని తెలిపారు.

**రాజకీయ దురంధరుడు..**ఉద్యమాలు, క్రమశిక్షణ, ప్రజాసేవ వంటి విలువలను ఓంకార్ నుంచి నేర్చుకున్నానని సీతక్క వెల్లడించారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేశారని, ఆయనలేని లోటు నర్సంపేటకే కాకుండా యావత్ తెలంగాణకే తీరని లోటుగా మిగిలిందని అన్నారు. 6 దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా రాజకీయాలకు విలువలు అద్దిన రాజకీయ దురంధరుడని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ చట్టసభల్లో గళం వినిపించిన నిస్వార్థ ప్రజాసేవకుడిగా ఓంకార్ నిలిచారని చెప్పారు. అలాంటి గొప్ప నాయకుడి చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. **(మిగతా 2లో..)**

### డ్రగ్స్ వ్యవహారం..

## పైలట్‌కు షోకాజ్ నోటీస్

- సంజాయిషీ ఇవ్వాలన్న బీఆర్ఎస్
- ఏడు రోజుల్లోగా వివరణ తెలియజేయాలి
- నోటీసులో పేర్కొన్న క్రమశిక్షణా కమిటీ

2



## సిట్ విచారణ

ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు

- చేవేళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో బృందం
- ఇప్పటికే ఈ కేసులో రోహిత్‌తో సహా ఆరుగురు అరెస్ట్

2

# డ్రగ్స్ టెస్టుకు.. మేము రెడీ

## కేసీఆర్, కేటీఆర్ వస్తారా ?

- సీఎం రేవంత్‌తో సహా అందరం సిద్ధం
- మండలిలో మహేష్ గౌడ్ చాలెంజ్
- డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మారుస్తున్నం
- అందరికీ ఆదర్శంగా ఉండేందుకు చర్యలు
- మండలిలో హీట్ పుట్టించిన డ్రగ్స్ కేసు
- అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల దాడి
- శాసనసభ అంశాలు.. మండలిలో ప్రస్తావించడమా?
- సభలో లేని వ్యక్తి మీద అనుచిత వ్యాఖ్యలొద్దు
- సభా హుందాతనాన్ని కాపాడాలన్న సభ్యులు
- సారీ చెప్పి... వ్యాఖ్యలను ఉపసంహరించుకున్న మహేష్‌గౌడ్

**వాస్తవ తెలంగాణ:** మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఈ అంశంపై శాసనమండలిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. డ్రగ్స్ వ్యవహారంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. టీపీసీసీ చీఫ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నేతలకు బహిరంగ సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా డ్రగ్ టెస్టుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తొలి డ్రగ్స్ టెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి చేయించుకుంటారని అన్నారు.

**డ్రగ్స్ టెస్టులకు రెడీ.. మీరు సిద్ధమా**

తెలంగాణ ప్రజలకు ప్రజాప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయిపరం చేసిన ఘనులు బీఆర్ఎస్ నేతలు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసింది. డ్రగ్స్ కు మేం వ్యతిరేకంగా అని చెప్పేందుకు సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్ టెస్ట్ చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా డ్రగ్స్ పరీక్షలకు వస్తారు. మరి బీఆర్ఎస్ నేతలు డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా?. బీఆర్ఎస్ సభ్యులు తమ నాయకులైన ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్‌ను డ్రగ్ టెస్టుకు తీసుకురాగలరా' అని మహేష్ కుమార్ గౌడ్ చాలెంజ్ చేశారు.

**మొయినాబాద్ డ్రగ్స్ కేసుతో సంబంధం లేదు..**

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, తప్పు చేయని వారు భయపడాల్సిన అవసరం లేదని మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసును అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారన్న బీఆర్ఎస్ ఆరోపణలను తిప్పికొట్టారు. నేరస్తులు ఎవరైనా వదిలి పెట్టే ప్రసక్తి లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో శాసనమండలి దద్దరిల్లింది. రాజకీయ నేతల మధ్య మొదలైన 'డ్రగ్ టెస్ట్' వార్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**సభలో లేని వ్యక్తిపై వ్యాఖ్యలా..**

కాగా, మండలిలో లేని వ్యక్తిపై ఎమ్మెల్సీ మహేష్‌గౌడ్ చేసిన వ్యాఖ్యలపై పలువురు సభ్యులు మండిపడ్డారు. కేటీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, బేషరతుగా సారీ చెప్పాలని కోరారు. మహేష్‌గౌడ్ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కోరడంతో.. దీనికి అంగీకరించిన ఆయన.. సారీ చెబుతూ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్టు తెలియజేయడంతో సభా రికార్డుల నుంచి వాటిని తొలగిస్తున్నట్టు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు.



# రీల్స్ పై మోజు కాకుండా చదువుపై ఏకగ్రత అవసరం

## విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడం రోబోటిక్ సైన్స్ స్పేర్. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి పల్లె శ్రీనివాసులు.



**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 17): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట విద్యార్థులు నైపుణ్యాలను వెలికి తీయడంలో విద్యార్థి దశలో రోబోటిక్ సైన్స్ పెయిర్ చాలా ప్రాముఖ్యమని డీఎస్పీ పల్లె శ్రీనివాసులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మంగళవారం నిర్వహించిన రోబోటిక్ సెన్స్ ఫెయిర్ కార్యక్రమానికి డిఎస్పి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని రోబోటిక్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత రీల్స్ మోజులో పడి సమయాన్ని వృధా చేస్తున్నారని, తద్వారా నష్టాలే అధికంగా ఉన్నాయని ప్రయోజనం సూన్యమని వాటికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ ఏ రూపంలో ఎలాంటి నష్టం తెచ్చి పెడుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని కావున చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తమ భవిష్యత్తు కోసం విద్య పైన దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం రోబోటిక్ సైన్స్ ఫెయిర్ ను డీఎస్పీ ప్రారంభించారు. ప్రత్యేకంగా 30 రోబోటిక్ యంత్రాల ద్వారా విద్యార్థులు పలు రకాల పరికరాలను ఉపయోగించి భవిష్యత్ తరాల కోసం ఏ ఏ ప్రాధాన్యత రోబోలో వలన జరిగే ప్రయోజనాల గురించి విద్యార్థులు వివరించారు. పాఠశాలలో చదివే పిల్లలు కలిసికట్టుగా స్నేహ పూర్వకంగా మెలగాలనిసూచించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతో పాటు టెక్నికల్ రంగంలో ఆలోచనతో ముందుకు సాగాలని విద్యార్థులకుసూచించారు. ఇప్పుడున్న టెక్నికల్ రంగంలో ఏ.ఐ(ఆర్టీపీషల్ఇంటలిజెంట్స్)వైపు మొగ్గు చూపాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు సెల్ ఫోన్స్ ఇచ్చే పద్ధతి మంచిది కాదని వారినుద్దేశించి మాట్లాడారు.ఇప్పుడున్న ఆన్ లైన్ మోసాలు ఏ రూపకంగా వస్తున్నాయో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కచ్చితంగా తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని తెలుపాలని సూచించారు. విద్యార్థి దశ చాలా విలువైందని దాన్ని మలుచుకోవడంలోనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆయనసూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన రోబోటిక్ సైన్స్ పెయిర్ ప్రారంభించి విద్యార్థులు తయారు చేసిన వివిధ టెక్నికల్ ప్రయోగాలను పరిశీలించి వాటి పనితీరు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్. డి.ఎస్.పి శ్రీనివాసులు , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి, రఘువీరాచారి శర్మ ,మల్లారెడ్డి,రాజ్ కుమార్ రెడ్డి,ప్రిన్సిపల్ హరీష్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఓంకార్ గొప్ప నాయకుడు.. ఆయన సేవలు మరువలేనివి: మంత్రి సీతక్క

**ట్యాంక్‌బండ్‌పై ఓంకార్ విగ్రహం..**

సురవరం ప్రతాప్ రెడ్డి, గద్దర్, అందెశ్రీ వంటి ప్రముఖుల చరిత్రను ప్రజలకు తెలియ చేస్తున్నామని, అదే విధంగా ఓంకార్ సేవలను కూడా రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై ఓంకార్ విగ్రహం ఏర్పాటు చేయాలని అభిమానులు కోరుతున్నారని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

**యుద్ధోన్మాదాన్ని ఖండించాలి..**

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడులు చేస్తున్నాయని మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. ఒక దేశాధినేతను హతమార్చే హక్కు అమెరికాకు ఎవరిచ్చారని ప్రశ్నించారామె. ఇరాన్ మీద దాడిని కూడా ఖండించలేని పరిస్థితుల్లో మన దేశ ప్రభుత్వం ఉందని విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశం మౌనం వహించడం సరైంది కాదని, కేంద్ర ప్రభుత్వం అమెరికా యుద్ధోన్మాదాన్ని ఖండించాలని డిమాండ్ చేశారు.

**కేటీఆర్ రాజీనామా చేయాలి**

ఈ క్రమంలోనే మంత్రి సీతక్క మాట్లాడుతూ, కేటీఆర్ తన మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల బ్యాంకు రుణాలు ఇస్తే రాజీనామా చేస్తానని కేటీఆర్ అన్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల్లో మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ.57 వేల కోట్ల రుణాలు ఇచ్చామని తెలిపారు. అలాగే మహిళా సంఘాలపై ఉన్న వడ్డీ భారాన్ని కూడా ప్రభుత్వం భరిస్తోందని చెప్పారు. ఇప్పటివరకు రూ.1390 కోట్ల వడ్డీ చెల్లించామని వివరించారు. ఈ విషయాలకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టానని, కేటీఆర్ లెక్కలు సరిచూసుకోవాలని సీతక్క సవాల్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన రూ.4 వేల కోట్ల వడ్డీని ఎగ్గొట్టారని ఆరోపించారు. అలాగే అభయహస్తం నిధులను కూడా కాజేశారని విమర్శించారు.

# నాగపూర్ ప్రాథమికోన్నత ప్రీప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్,టై, బెల్ట్,షూస్ పంపిణీ



**వాస్తవ తెలంగాణ:** బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 17:నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు మంగళవారం రోజు ఉచిత యూనిఫామ్ టై, బెల్టులు బూట్లు,మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఆధ్వర్యంలో అందజేశారు.హౌఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సమానత్వ భావన పెంపొందించేందుకు యూనిఫామ్ లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రుల, ప్రజా ప్రతినిధుల సహకారం చాలా అవసరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడంతో విద్యార్థుల యొక్క సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయన్నారు .హౌతమ పిల్లలకు యూనిఫామ్స్ , టై బెల్టు బూట్లు అందజేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.హౌఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల నాగాపూర్ లో మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ చేతుల మీదుగా ప్రి-ప్రైమరీ విద్యార్థులకు యూనిఫామ్, టై, బెల్ట్, షూస్ వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాస రవికుమార్ , స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దొండి కృష్ణవేణి , గ్రామ సర్పంచ్ పోలేపల్లి హేమలత లక్ష్మి నారాయణ , ఉప సర్పంచ్ ఎంబరి నర్సయ్య , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆరెపల్లి లక్ష్మి , పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షులు కస్ప గంగనర్సయ్య , గ్రామ అభివృద్ధి కమిటీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించండి - సర్కిల్ డిప్యూటీ కమిషనర్'కు డివిజన్ కాంగ్రెస్ నాయకుల వినతి



**వాస్తవ తెలంగాణ:**మార్చి 17 బొల్లారం మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి బొల్లారం డివిజన్ పరిధిలోని బీ.సీ కాలనీ, పాతబస్తీ(ఎస్సి కాలనీ), బీరప్ప బస్తీ, మల్లన్న బస్తీ మరియు గాంధీ నగర్ కాలనీ'లలో సమస్యలకు నిలయంగా మారిందని, సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమీన్పూర్ సర్కిల్ కార్యాలయంలో అధికారిని కలిసి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వి.చంద్రారెడ్డి మరియు డివిజన్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... 1983లో ఏర్పడిన బీ.సీ కాలనీ నేటికీ సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. అభివృద్ధికి నోచుకోకుండా పోయిందన్నారు. పాలకులు, అధికారులు మారిన కాలనీ సమస్యలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని విన్నవించారు. ముఖ్యంగా బీసీ కాలనీలో ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రధాన రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదని పేర్కొన్నారు. సమస్యలపై మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ గారు లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. పాత బస్తీలోని ఎల్లమ్మ- పోచమ్మ ఆలయాల సమీపంలో డ్రైనేజీ పొర్లుతుండడంతో పరిస్థితి దారుణంగా మారిందన్నారు. కనీసం స్థానికులు నడవలేని పరిస్థితులు నెలకొన్నాయని మాపోయారు. సిసి రోడ్డు సైతం లేదన్నారు. గాంధీ నగర్ లో డంప్యార్డ్ వలన ఈగలు, దోమలు విజృంభించి మలేరియా డెంగ్యూ వంటి అంటివ్యాధులు విష జ్వరాలు ప్రభలే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ అయిదు కాలనీలకు సి.సి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రతిపాదిక పనులను ప్రారంభించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గారికి నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్.సీ పురం కార్పొరేటర్ పుష్ప నగేష్ గారు, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మా రెడ్డి కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు రాజ్ గోపాల్ వెంకటయ్య యువజన నాయకులు అబ్దుల్ బషీర్ మాజీ వార్డు సభ్యుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల నేతల అరెస్ట్ స్టేషన్కు తరలింపు

## అరెస్టును ఖండించిన కార్మిక సంఘాల నాయకులు

**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 17): తమ సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టగా పోలీసులు ముందస్తుగా కార్మిక సంఘాల నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీసుల అక్రమ అరెస్టులను సిపిఎం నేతలు కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు



గ్రామపంచాయతీ కార్మికులకు ఆశా వర్కర్లకు అంగన్వాడి టీచర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇస్తామని, ఎన్నికల ముందు చెప్పింద్రు అవి అమలు చేయాలని,ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో హైదరాబాద్కు పిలుపునిస్తే అక్రమంగా పోలీసోళ్ళు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ఎంతవరకు కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ మల్లేష్, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల, తదితరులు ఉన్నారు.

# సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటేల్ శివకాంత్ నక్ష పానాది సర్వే చేయించాలి



**వాస్తవ తెలంగాణ:**నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 17 నారాయణాఖేడ్ మనూర్ మండలంలోని దూదగొండ నుంచి గట్టు లింగంపల్లి గ్రామం వరకు నక్ష పానాది సర్వే చేయించాలని కోరుతూ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటేల్ శివకాంత్ మంగళవారం సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతి పత్రం సమర్పించారు.ఈ మార్గం చుట్టూ తమ వ్యవసాయ పొలాలు ఉన్నాయని, వర్షాకాలంలో పొలాలకు వెళ్లడం అలాగే పండించిన పంటలను మార్కెట్‌కు తరలించడం చాలా కష్టంగా మారిందని వారు వివరించారు. అందువల్ల సంబంధిత అధికారులతో సర్వే నిర్వహించి, రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దూదగొండ గ్రామ సర్పంచ్ చంద్రలీల, మాజీ సర్పంచ్ రాజు, అరుణ్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు భవనం నిర్మించాలి

**- గుమ్మడిదల మహిళా సంఘాల వినతిపత్రం**
**- చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌కు విజ్ఞప్తి**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని మహిళా సంఘాల కార్యకలాపాల కోసం మహిళా భవనం నిర్మించాలని కోరుతూ మహిళా సంఘాల మహిళలు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. మహిళల సాధికారతకు, సంఘాల అభివృద్ధికి భవనం అత్యవసరమని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. గుమ్మడిదల పరిధిలో మొత్తం 164 మహిళా సంఘాలు ఉన్నాయని, వాటిలో సుమారు 1640 మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం సంఘాలకు స్వంత భవనం లేకపోవడంతో సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రత్యేక భవనం అవసరమని పేర్కొన్నారు. భవనం ఏర్పాటు చేయడం ద్వారా సంఘాల కార్యకలాపాలు మరింత విస్తృతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని, మహిళలకు శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు సులభంగా అమలు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ వినతిని స్వీకరించి సమస్యను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కత్తుల రమేష్, అబిశెట్టి రాజశేఖర్, సురభి కుమార్ గౌడ్, నాయకులు తుపాకుల రాజు, హుస్సేన్, మహిళా సంఘాల మహిళలు బుచ్చమ్మ, బి. లక్ష్మి, అమృత, స్వప్న, నాజియా, పీ. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజిపల్లి ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్







**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డ పోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా గణేష్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్,అమీన్పూర్ మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు కుమార్ యాదవ్, సురేష్, మమత నవీన్ గ్రామ పుర ప్రముఖులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు అవార్డు

**స్థిరమైన మద్దతు, నిస్వార్థ నిబద్ధతకు గుర్తింపుగా అందజేసిన మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు చేపట్టిన కార్యక్రమాలకు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ఉదారమైన విరాళాలు, స్థిరమైన మద్దతుకు గుర్తింపుగా మంగళవారం ఒక జ్ఞాపికను, అవార్డును అందజేశారు. ఈ ప్రశంసా పత్రంలో గీతం యొక్క నిస్వార్థ నిబద్ధతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, నిరుపేదల జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో దాని ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయని, విస్తృత సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మకు అందజేశారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత నాలుగేళ్లగా గీతంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. రక్తదానం యొక్క ప్రాణరక్షక ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, విద్యార్థులలో కరుణ, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. ప్రాణాలను కాపాడటంలో సహాయపడి, ఇతరులను కూడా ఇటువంటి గొప్ప కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించే విద్యార్థుల ఉదారతను, నిస్వార్థ సహకారాన్ని నిర్వాహకులు ప్రశంసించడంతో ఈ కార్యక్రమానికి విస్తృత ప్రశంసలు లభించాయి. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గీతం డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు ఈ అవార్డును అందుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు. ఇటువంటి ప్రభావవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# బొల్లారం ప్రజల దాహార్తి తీర్చండి బీజేపీ నాయకులు కెజీఆర్

**ఉచిత మంచినీటి సరఫరా కోసం ఒక రోజు దీక్ష చేపట్టిన బీజేపీ డివిజన్ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి**



**బొల్లారం,జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** కాలుష్య ప్రాంతమైన బొల్లారంలో ఉచితంగా మంచినీటి సరఫరా చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఒకరోజు దీక్షను మంగళవారం పాత పంచాయతీ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య బారిన పడి, భూగర్భ జలాలు సైతం కాలుష్య కారకాలుగా మారాయని, కాలుష్య ప్రభావం ప్రాంతాలలో ఉచితంగా తాగునీటిని అందించాలని సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చిందని దాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి హాజరై నిమ్మకాయ నీరు అందచేసి ఒకరోజు దీక్షను విరమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాంత్ చారి,సమ్మయ్య, శివ, దిలీప్ కుమార్,అరుణ్, కిషోర్ చారి, విష్ణు చారి, లక్ష్మీదేవి, సంతోష్, యశ్వంత్, సురేష్, ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి అఖిల్ కుమార్, మోహిత్,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**
**- గడ్డపోతారం ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఎల్లమ్మ కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి వార్డులో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, గద్దె నరసింహ, నవీన్, సురేష్, కుమార్ యాదవ్, హుస్సేన్, తుపాకుల రాజు, ఆకుల సత్యనారాయణ, సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాంనగర్ కాలనికి చెందిన యూసుఫ్ ఖాన్ (అషు) భార్య నస్రీన్ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పడంతో పాటు తమవంతు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తరఫున సీకేజీ యువసేన సభ్యులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, సీకేజీ యువసేన సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవాలయంలో పూజలు

**- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మున్సిపల్ పరిధిలోని శివానగర్ వార్డులో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్ వ్యవసాయ భూమి వద్ద ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కృష గౌడ్, హుస్సేన్, తుపాకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మమతా హాస్పిటల్ సౌజన్యంతో వైద్య శిబిరం



**బొల్లారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో కాంగ్రెస్ సీనియర్ నేత గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మమతా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఈ ఉచిత శిబిర కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ రాధిక, ఆప్తమాలజీ డాక్టర్ గాయత్రి ఆర్థోపెడిక్స్ డాక్టర్ మానస గైనకాలజీ, డాక్టర్ సంగీత న్యూరాలజీ వైద్య సేవలు అందించారు. అలాగే రోగులకు అవసరమైన పరీక్షలు, వైద్య సలహాలు, మందులు కూడా ఉచితంగా అందించారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి రిఫర్ చేసే సదుపాయం కూడా ఉందన్నారు .ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మమతా హాస్పిటల్ క్యాంపు మేనేజర్ ఆంజనేయులు గౌడ్, మమతా హాస్పిటల్ మానస రెడ్డి,మీడియా ప్రతినిధులు కృష్ణ,రవీందర్ రెడ్డి,హాస్పిటల్ వైద్య సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి చల్లగా చూడు...

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలో నిర్వహిం చిన ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్ ఆహ్వానం మేరకు చిమ్ములగోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తో కలిసి జాతర కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎల్లమ్మ తల్లి ఆశీర్వదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మమతా నవీన్, సంధ్య సురేష్, స్వప్న కుమార్ యాదవ్, గద్దె నరసింహ, నాయకులు హుస్సేన్, తుపాకుల రాజు, ఆకుల సత్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ వర్సెస్ మంత్రులు

ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి? ఎందుకు చెప్పాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ, గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.

వాస్తవ తెలంగాణ:

## ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన మాజీ మంత్రి



- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంలో మాటల తూటాలు
- ఎందుకు దన్యవాదాలు చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీత
- ఘాటుగా కౌంటరిచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- రేవంత్ ఢిల్లీ టూర్‌పై రుసరుసలు
- నిధుల కోసం ఎన్నిసార్లైనా హస్తినకు వెళ్తామన్న మంత్రి దుద్దిళ్ల
- మహిళలకు ₹57 వేల కోట్ల రుణాలిచ్చామన్న డిప్యూటీ సీఎం భట్టి
- రికార్డులు చూపితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న కేటీఆర్

### కేటీఆర్‌కు కోమటిరెడ్డి కౌంటర్



కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలని అన్నారు. 'రేషన్ కార్డు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి. యంగ్ ఇండియా స్కూల్ కట్టినందుకు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ఇచ్చినందుకు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి' అని అన్నారు. కేటీఆర్ ఓపికగా ఉండాలని మంత్రి హితవుపలికారు. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిందని.. వాటికి తాము వడ్డీ కడుతున్నామని.. అందుకు ధన్యవాదాలు చెప్పాలంటూ కేటీఆర్‌కు సూచించారు

### ముఖ్యమంత్రి తొలి సంతకం ఫైల్ ఏదీ..

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం చేసిన ఫైల్ ఏమైందని అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్ నిలదీశారు. కీలకమైన ఆ ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల విలువ జీరో చేసింది ఎవరని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు జీరో వాల్యూ ఉందని అన్నారు. వంద రోజుల్లోనే గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. తొలి కేబినెట్‌లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత అన్న మాట ఏమైందని అడిగారు. సీఎం తొలి సంతకం చేసిన ఫైల్‌కు జీరో వాల్యూ ఉందని విమర్శించారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని వ్యాఖ్యానించారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.

### కేటీఆర్‌పై డిప్యూటీ సీఎం ఫైర్



గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. ₹22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు ₹500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇప్పటికే మహిళలకు 57 వేల కోట్ల రుణాలను అందజేశామని వెల్లడించారు.

### మహిళలకు ఇచ్చిన హామీ ఏమైంది..

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా? అని నిలదీశారు. పదే పదే అబద్ధాలు వల్లెవేస్తే లాభం ఎవరికి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవు పలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు.



### నిరూపిస్తే రాజీనామా చేస్తా : కేటీఆర్

ఇప్పటి వరకు మీరు మహిళలకు 57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు రికార్డ్స్ చూపితే తాను తక్షణం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సభలో కేటీఆర్ సవాల్ విసిరారు.. మీరు చెప్పిన మాటలు అబద్ధమని తాను రుజువు చేస్తానని, మీరు రాజీనామా చేస్తారా అంటూ భట్టిని ప్రశ్నించారు.

### కేటీఆర్‌కు సీతక్క కౌంటర్..



నిండు సభలో మహిళా సంక్షేమంపై ప్రతిపక్ష నేత కేటీఆర్ ప్రభుత్వంపై సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, బాధ్యత గల ప్రతిపక్షంగా దీనికి సహకరించాలని ఆమె కోరారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రూ. 57 వేల కోట్లకు పైగా రుణాలను మంజూరు చేశామని గణాంకాలతో వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రతిపక్షాలు ఎగతాళి చేయడం సరి కాదని హితవు పలికారు. 'మేము చేస్తున్న పనులను పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు చేయలేకపోయింది?' అని మంత్రి సీతక్క నిలదీశారు. మొదటి నుంచి కేటీఆర్‌కు మహిళలంటేనే చిన్నచూపని, అందుకే ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను జీర్ణించుకోలేక నిప్పులు చెరుగుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఎగనామాలు.. పంగనామాలు!

### ఇదేనా ఇందిరమ్మ రాజ్యం

- టీమిండియా టీ20 వరల్డ్ కప్ గెలిచింది..
- కాంగ్రెస్ 420 వరల్డ్ కప్ గెలుస్తుంది..
- రేవంత్‌ది డిజాస్టర్ పాలన
- ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు విధానం
- ముఖ్యమంత్రి తొలి సంతకానికి జీరో వ్యాల్యూ
- కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులకు, డిక్లరేషన్లకు విలువేదీ
- ఆరు గ్యారెంటీల దరఖాస్తులన్నీ ఎమయ్యాయి
- సర్కారు తీరుపై అసెంబ్లీలో కేటీఆర్ చెడుగుడు

వాస్తవ తెలంగాణ: ఉగాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులు ఏవి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు.

### ఆరు గ్యారెంటీల దరఖాస్తులు ఏమయ్యాయి..

ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసిపడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు.

### తెలంగాణ సొమ్ము.. పక్క రాష్ట్రాలకు..

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

# రంజాన్ ప్రార్థనలకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు - టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

## ఈద్గా వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించిన నిర్మలా జగ్గారెడ్డి రూ. 3 కోట్ల తో ఈద్గా అభివృద్ధి కోసం ప్రతిపాదనలు



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద ప్రార్థనలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించిన నిర్మలా జగ్గారెడ్డిలి సంగారెడ్డి పట్టణం లోని హాస్టల్ గడ్డ వద్ద గల ఈద్గా మైదానాన్ని సోమవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. రంజాన్ పండుగ రోజున ఈద్గా వద్ద వేలాదిమంది ముస్లిం సోదరులు నమాజ్ లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని , ఈద్గా వద్దకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగ రోజు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని , అవసరమైతే ట్రాఫిక్ ను నియంత్రించాలని సంగారెడ్డి రూరల్ సిఐ ని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధి కోసం రూ. 3 కోట్లతో ప్రతిపాదనలు సిద్దం అయ్యాయని, జగ్గారెడ్డి గారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని వివరించారు. ఈద్గా వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హాఫీజ్, కౌన్సిలర్ నవాజ్, ఫాయిజ్ , ఈద్గా కమిటీ సభ్యులు అతీకుద్దీన్, బాబర్, షఫీ లతో పాటు మైనార్టీ నాయకులు అన్వర్, బబ్బు తదితరులు పాల్గొన్నారు.

# నక్ష బాటలో ఇల్లు నిర్మాణం అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు -- చర్యల కోసం విజ్ఞప్తి



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్ మార్చి 17:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మంగంపేట గ్రామంలో నక్ష బాటలో ఇల్లు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ కి లిఖితపూర్వకంగా తెలియజేస్తూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇదే నక్ష బాటలో గతంలో ఉపాధి హామీ పథకం కింద రహదారి నిర్మాణ పనులు నిర్వహించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన రహదారిపై వ్యక్తిగత గృహ నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రెండు లక్షల 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని నర్రగూడ, బీరంగూడ డివిజన్ పరిధిలోని భ్రమరాంబికనగర్ కాలనీలకు చెందిన ఆలకుంట సాయి కుమార్, బూస ప్రసన్నలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన రెండు లక్షల 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆశా ల ఆందోళన ఉద్రిక్తత



**కాప్రా,వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ జిల్లా ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి మాట్లాడుతూ..... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా సమస్యలు ఎందుకు పరిష్కారం చేయడం లేదని ప్రశ్నించారు. గత 20 సంవత్సరాల నుండి ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు కార్మికులకు కష్టజీవులకు ఫిక్సిడ్ వేతనాలు 18, 000రూపాయలు ఇవ్వాలని పోరాటాలు చేస్తుంటే మొద్దు నిద్రలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఆశలకు ఫిక్సిడ్ వేతనాలు, ఇన్స్ రైన్స్, ఇ స్ ఐ, పీ ఎస్, మట్టి ఖర్చుల కు 50, 000రూపాయలు ఇవ్వాలని చర్చ చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వంని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎర్ర అశోక్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని ఆశ ల శ్రమ ను దోచుకుంటున్నారు అని హెచ్చరించారు. ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు. పోలీసుల నిర్బంధ లను ఛేదించి 48గంటల నిరసనలలో పాల్గొన్న ఆశలు వారి సమస్య లను కలెక్టరేట్ కి విన్నపిస్తాం అని అడుగుతే అక్రమంగా అరెస్టు లు చేసి బొల్లారం, జవహర్ నగర్ పోలీసుల స్టేషన్ లకు తరలించారు. అక్రమ అరెస్టులను తీవ్రవంగా ఖండిస్తున్నా అని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు అని హెచ్చరించారు. ఆశల సమస్య లు పరిష్కారం అయ్యే వరకు ఎర్ర జెండా సీఐటీయూ అండగా ఉ ంటుంది అని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి, అధ్యక్షురాలు అనిత,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐ. రాజశేఖర్, బి. లింగస్వామి, పి. గణేష్, ఆర్.సంతోష్, ఎం.నరేష్ శంకరమ్మ, రమ, సబియా ,పద్మ, వసంత, కృష్ణ వేణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న గమ్యం చేరుతారు... జవహర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివశంకర్...



**కాప్రా వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఫోటో రైట్ అప్ ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమంలో జవహర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివశంకర్ గౌడ్ పట్టుదలతో కృషి చేస్తే అనుకొన్నా గమ్యాన్ని చేరుకోవచ్చు అని పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్ఎస్ఎస్ నేషనల్ సర్వీస్ స్కీమ్ కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ బృందం ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ పరిధిలోని జై జీవన్ కాలనీ శ్రీ విశ్వకర్మ ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శివశంకర్ తో పాటు లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, విశ్వకర్మ ట్రస్ట్ చీఫ్ అడ్వైజర్ లయన్ జ్యోతిర్మయ చారి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కుషాయిగూడ జై జవాన్ కాలనీ కాప్రా ఈసీఐఎల్ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ పథకంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణ ట్రాఫిక్ అవేర్నెస్ స్వచ్ఛభారత్ పర్యావరణ పరిరక్షణ పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న, ఉస్మానియా ప్రిన్సిపల్ ప్రొ ప్రొఫెసర్ కరుణాసాగర్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమాదేవి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఓడిపోయామని నిరాశ పడకుండా గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. ట్రాఫిక్ భద్రత గురించి వివరించారు సెల్ ఫోన్ల పట్ల ఉన్న శ్రద్ధ హెల్మెట్ల పై ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలు కాపాడుకోగలుగుతామని బ్రతికి ఇంటికి రావడం అనేది నేర్చుకోవాలన్నారు. ఆరైవ్ అలైవ్ అనే కార్యక్రమం విస్తృతంగా చేపడుతున్నామన్నారు. యువత తో సాధ్యం కానిదేమీ లేదు అన్నారు. లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను మాత్రమే అభ్యసించాలన్నారు. మానవీయత విలువలు కలిగిన విద్యను పొంది భారత దేశ రక్షణకై ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలన్నారు. విద్య అంటే సర్టిఫికెట్లు మాత్రమే కాదు అని జీవితాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్, ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ , ఏఎస్ఐ గోపాల్ గౌడ్ విశ్వకర్మ ట్రస్ట్ చైర్మన్ కలకొండ బిక్షపతి ,విశ్వకర్మ ట్రస్ట్ స్థలదాత మారోజు నరసింహా చారి ఎన్ఎస్ఎస్ విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చాలి:న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో స్వాతంత్ర సమరయోధుడు మునపల్లి రామచంద్రయ్యతేది:16-03-2026 రోజున స్వర్గీకృతులైనారు స్వతంత్రసమరయోధుడుమునిపల్లి రామచంద్రయ్య స్వగృహం వద్ద వారి యొక్క మృతదేహాన్నికి జాతీయ జెండాతో పూలమాలలతో నివాళులు అర్పించిన సదాశివపేట పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం దేశ స్వాతంత్ర కోసం అహర్నిశలు పోరాడినటువంటి స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య లాంటి యోధులు పుట్టుక రావాలన వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు అదేవిధంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య మృతదేహానికి పూలమాలలు వేసి వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు, ఈ సందర్భంగాస్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడం కోసం ఎల్లప్పుడూ స్వాతంత్ర సమరయోధుల బాటలో నడుస్తామని తెలియజేశారుస్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సిహెచ్ ఈశ్వర్ గౌడ్, శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్ ఎర్ర సూర్య గౌడ్ హనుమంతు, శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లోనే ఎంఎంసి కార్యాలయం నిర్మాణం

## స్థలాన్ని పరిశీలించినా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీలు



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ లోనే మూసీ ఒడ్డున(ఉప్పల్ బాగాయత్) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మధుయాష్కీ గౌడ్ (ఎల్బీనగర్), తోటకూర వజ్రేష్ యాదవ్ (మేడ్చల్), మందుముల పరమేశ్వర్‌రెడ్డి(ఉప్పల్) పేర్కొన్నారు.ఉప్పల్ భగాయత్‌లో 10 ఎకరాలలో రూ.98 కోట్లతో ఆధునిక హంగులతో చరిత్రలో నిలిచిపోయేలా ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు. అందరికీ అందుబాటులో ఉ ండేలా ఉప్పల్ లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేసేందుకు అంగీకరించిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మధుయాష్కీ గౌడ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,మందుముల పరమేశ్వర్‌రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,మాజీ బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ లు బొంతు శ్రీదేవి,ధన్పాల్,పవని రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు భగాయత్ లోని ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయబోయే స్థలాన్ని పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఉప్పల్ భగాయత్‌ను సంబంధిత విభాగాల అధికారులు ఎంపిక చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎంఎంసీ పరిధిలోని ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప్పల్ ప్రాంతం అనువైనదన్నారు.అన్ని నియోజకవర్గాల వారికి కూడా అందుబాటులో ఉంటుందన్నారు. దీంతోనే మూసీ ఒడ్డున ఉప్పల్ భగాయత్‌లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు.

# కీసర వన్నిగూడ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా..

## వన్నీగూడా ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు రాగుల గణేష్ ముదిరాజ్



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం వన్నిగూడ గ్రామం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకుంటామని తెలిపారు. సంఘం నూతన అధ్యక్షులుగా: రాగుల గణేష్ ముదిరాజ్. ఉపాధ్యక్షులు: రాగుల బాలకృష్ణ, రెడ్డబోయిన మధుకర్ ముదిరాజ్, దేసు పవన్ కుమార్ ముదిరాజ్. ప్రధాన కార్యదర్శి : రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్. ట్రెసరర్ : ఎర్ర వెంకటేష్ ముదిరాజ్, కార్యదర్శులు :రాగుల రాజ్ కుమార్ ముదిరాజ్,రెడ్డబోయిన భుక్షపతి, రాగుల లక్ష్మీనారాయణ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు : పల్లెపాటి లక్ష్మయ్య ముదిరాజ్ , అబ్రబోయిన వెంకటేష్ ముదిరాజ్ , కుక్కదువ్వ భాస్కర్ ముదిరాజ్. సలహాదారులు : అంద్యాల బాలకృష్ణ ముదిరాజ్, రాయర పురం రమేష్ ముదిరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ముదిరాజ్ సంగం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడతారని అన్నారు.

# డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్ కీలకం -- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## వార్తలాప్ వర్క్ షాప్ తో జర్నలిస్టులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన.... పి ఐ బి అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్: మార్చి 17:** ప్రస్తుత డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. కృత్రిమ మేధస్సు ద్వారా తయారవుతున్న కంటెంట్, తప్పుదారి పట్టించే చిత్రాలు, తప్పుడు సమాచారాన్ని గుర్తించి నిజమైన వార్తలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు.ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "వార్తలాప్ " పేరుతో జర్నలిస్టులకు ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లింగ ఆధారిత హింస, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 130 మంది జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందన్నారు. చిన్న తప్పుదారి పట్టించే సమాచారం కూడా సమాజంలో భయం, ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు.మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంలాంటిదని పేర్కొన్నారు.ప్రభుత్వ పాలసీలు, పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆమె అన్నారు. జర్నలిస్టులు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన వార్తలను అందించాలని సూచించారు.ఈ తరహా వర్క్‌షాప్‌లు జర్నలిస్టులు నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకుని తమ వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల అధికారిక సమాచారాన్ని ప్రజలకు ఖచ్చితంగా చేరవేయడంలో పీఐబీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు విస్తరిస్తున్న ఈ కాలంలో తప్పుడు వార్తలను గుర్తించి ఖండించడంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ముఖ్యమైన బాధ్యత నిర్వర్తిస్తున్నదని తెలిపారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. లింగ సమానత్వం మరియు మహిళల సంక్షేమ పథకాలపై సీనియర్ జర్నలిస్టు సజయ కాకర్ల మాట్లాడుతూ, లింగ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని, పిల్లల్లో సరైన దృక్పథాన్ని తల్లిదండ్రులు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని చెప్పారు.జర్నలిజంలో ఏ ఐ వినియోగంపై సత్యప్రియ వివరించారు. నోట్‌బుక్ కేఎల్‌ఎం, చాట్ జీపీటీ, గూగుల్ పిన్‌పాయింట్, ఎలెవన్ లాబ్స్, జెమినీ ఏ ఐ వంటి పలు ఏ ఐ సాధనాలను ఎలా ఉపయోగించాలో వివరించారు. అయితే ఏ ఐ వేదికలపై వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్క్‌షాప్ ముగింపులో జర్నలిస్టులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు పి ఐ బి అదనపు డైరెక్టర్ జనరల్ సమాధానాలు ఇచ్చి, వారి సూచనలు మరియు అభిప్రాయాలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు చేరవేస్తామని హామీ ఇచ్చారు.

# జగ్గారెడ్డి లాంటి మాస్ లీడర్ పిసిసి ప్రెసిడెంట్ అయితే తెలంగాణ లో 100 సీట్లు గెలిపించుకుంటాం

## ...ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి





**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** జగ్గారెడ్డి లాంటి మాస్ లీడర్ టీపిసిసి ప్రెసిడెంట్ అయితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో 100 సీట్లు గెలవడం పక్కా అని సోమవారం ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశాడు. అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ లీడర్, రెండు తెలుగు రాష్ట్ర ల్లో పాపులర్ లీడర్. పి జనార్దన్ రెడ్డి (పాజీ=) లాగా మాస్ ఫాలోయింగ్ ఉన్న వ్యక్తి జగ్గారెడ్డి అని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చిట్ చాట్ లో పేర్కొన్నారు. జగ్గారెడ్డి పిసిసి అధ్యక్షుడు అయితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో 100 సీట్లు గెలవడం పక్కా అని ఆయన ఉద్ఘాటించారు. అధిష్టానం ఆ దిశగా ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జగ్గారెడ్డి లాంటి వ్యక్తి పిసిసి అధ్యక్షుడు గా ఉండాల్సిన అవసరం ఉందని, రాష్ట్రం లో కింది స్థాయి కార్యకర్త మొదలుకుని పై స్థాయి నాయకుల వరకు అందరిని కలుపుకుని పోయే వ్యక్తి జగ్గారెడ్డి మాత్రమేనని ఆయన అన్నారు. గతం లో సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు అయిన సందర్భం లో సైతం పిసిసి అధ్యక్షుడు గా జగ్గారెడ్డి పేరు తెరపైకి వచ్చింది. పిసిసి అధ్యక్ష పదవి తనకు కావాలని సైతం బహిరంగంగానే జగ్గారెడ్డి అధిష్టానాన్ని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేతలంతా ప్రత్యేకంగా పిసిసి అధ్యక్షుడి గా జగ్గారెడ్డి పేరు ప్రతిపాదిస్తున్న నేపథ్యం లో అధిష్టానం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# ఎమ్మెల్యే మందుల సామెల్ పై దాడి అనగరికం

## సిపిఐ,దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై ఆర్ ఎస్ ఎస్,బీజేపీ గుండాల పై దాడిని నిరసిస్తూ నేడు జగతగిరిగుట్ట లాస్ట్ బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మందుల శామ్యూల్ పైన ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి నాయకులు పరుష పదజాలంతో తిట్టుకుంటూ ఇంటిపైన దాడి చేయడం అనాగరికమైన చర్యని జైశ్రీరామ్ అంటూ లంజాకొడకా అని తిట్టడం జై హిందూ మతం అంటూ ఎవరికి పుట్టినావు రా అని తిట్టడం అనేది వారి అహంకారానికి నిదర్శనం అని ఇది రాష్ట్రంలో బిజెపి చేస్తున్నటువంటి కుల రాజకీయాలని బ్రాహ్మణులను తిడితే మొత్తం హిందూ మతాన్ని తిట్టినట్టు ప్రచారం చేసుకోవడం ఈ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పడమేనని ఇలాంటి సంఘటనలు జరగడం వెనకాల మనువాద గుండాల హస్తముందని దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లాంటి వాళ్ళ మాటలు కూడా తోడ్పాటు ఇస్తున్నాయని మంచిగా ఉన్నటువంటి రాష్ట్రాన్ని విద్వేషాలకు పెంచుతున్నటువంటి బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ సంఘటనతో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. హిందూ మతం పేరుతోటి దాడులు చేయడం మతాన్ని రాజకీయంగా వాడుకోవడం, హిందూ మతం అంటే కేవలం బిజెపి అన్నట్టు ప్రచారం చేసుకోవడం హిందూ మతాన్ని కించపరచడమేనని బండి సంజయ్ ఈ కుట్ర దాడి వెనకాల ఉన్న వారందరూ రాష్ట్రంలోని దళిత బహుజనులకు క్షమాపణలు చెప్పాలని, దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత బహుజనులతో పాటు సిపిఐ కూడా బిజెపికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ నాయకులు లింగయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాదిగ జర్నలిస్టు నాయకులు రామస్వామి తొండ వెంకట్ గణేష్ నరేష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బాబు వల్లూరి బాబు,వెంకటేష్ సోమయ్య, హిందూ బిసి మహాసభ నాయకులు నరహరి, జై భీమ్ నాయకులు అల్వాల భాస్కర్,పరుశరాములు అశోక్ అరుణ్ సిపిఐ నాయకులు ఇమామ్,ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద రెడ్డిపేట గ్రామంలో మద్యం నిషేధం - గ్రామ సర్పంచ్



**పుల్కల్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం లోని పెద్దారెడ్డి పేట గ్రామంలో మద్యం నిషేధించడానికి గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసింది అని గ్రామ సర్పంచ్ అనసూజా లింగయ్య అన్నారు. పెద్దారెడ్డి పేట్ గ్రామం లో తెలుగు నూతన సంవత్సరం అనగా ఉగాది పండగ పర్వదినం అయినా మరుసటి రోజునుండి ఎవరైనా మద్యం అమ్మితే వారికీ కఠినమైన జరిమానాలు విధించడం జరుగుతుందనీ అన్నారు. ఇలా చేస్తే మద్యం అక్రమ అమ్మకాలను అరికట్టవచ్చు. పెద్దారెడ్డి పేట గ్రామం లో శాంతిభద్రతలను, కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుంది. గ్రామంలో మద్యం నిషేధ తీర్మాన ప్రక్రియ గ్రామ సభ తీర్మానంలో గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులందరితో సభ నిర్వహించి, మద్యం నిషేధంపై తీర్మానం చేయాలి నిర్వహించి మద్యం విక్రయించినా వారికీ తాగినా జరిమానాలు మరియు కఠినమైన నియమాలు ఉంటాయని అన్నారు. మన గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు కోసం ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని అన్నారు. ఈ తీర్మానానికి చట్టబద్ధత కోసం స్థానిక పోలీసు మరియు ఎక్సైజ్ శాఖకు కూడా తెలియజేశామని మద్యం రహిత గ్రామంగా మార్చడం ద్వారా కుటుంబాల్లో శాంతిని, ఆర్థిక పరిపుష్టిని పెంచవచ్చు అనే ఉద్దేశ్యం తో అందరి సమాఖ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం దానికి మన గ్రామ ప్రజలు కుమ్మరి అనసుజా-లింగయ్య అన్నారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఓటమి భరించలేక ఓటర్లపై దూషణలు..

## మాజీ సర్పంచ్ ప్రకాష్ చారిపై కౌన్సిలర్ల మండిపాటు



**గడ్డపోతారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి జీర్ణించుకోలేక గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి ఓటర్లను అసభ్య పదజాలంతో దూషించడం తగదని గడ్డపోతారం మున్సిపాలిటీ 14,15 వార్డు కౌన్సిలర్లు నీరుడి ప్రభావతి శ్రీనివాస్,ఇంద్రసేన మండిపడ్డారు. వారు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ఓటర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హుందాతనానికి విరుద్ధమని అన్నారు. రాజకీయాలలో గెలుపు-ఓటములు సహజమని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం ప్రతి నాయకుడి బాధ్యత అని సూచించారు.ప్రకాశ్ చారి రాజకీయ ఎదుగుదల ఈ ప్రాంత ప్రజల వల్లే సాధ్యమైందని, అయితే ప్రస్తుతం ఓటమిని తట్టుకోలేక దురాహంకారంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం పలువురిని ఎదగనీయకుండా అడ్డుకున్నారని, అక్రమ మార్గాల్లో సంపాదించిన డబ్బుతో ప్రజలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇంకా, "గడ్డపోతారం అంటే ప్రకాష్ చారి" అన్న ధోరణితో వ్యవహరించడం సరికాదని, ప్రజలు అన్నింటికంటే గొప్పవారని స్పష్టం చేశారు. గతంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిష్టాయపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రమాణం చేద్దామని విసిరిన సవాల్‌కు ఇప్పటికీ స్పందించలేదని గుర్తుచేశారు.ప్రకాశ్ చారికి రెండు రోజుల గడువు ఇస్తున్నామని, ధైర్యం ఉంటే సవాల్‌ను స్వీకరించాలని లేకపోతే ప్రజా కోర్టులో ఆయన అక్రమాలను బహిర్గతం చేస్తామని కౌన్సిలర్లు హెచ్చరించారు.

# జవహర్ నాగర్ నూతన సీఐ సైదులు ని సన్మానించినా జనసేన నాయకులు రవి రాజ్ రాథోడ్, వై రమేష్




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు కొత్త సీఐగా ఎస్ సైదులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు జనసేన నాయకులు రవి రాజ్ రాథోడ్, వై రమేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు రాము నాయక్, ఇద్రిస్ అలీ లను కూడా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ ఎస్ సైదులు మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. నేరాలను అదుపులో ఉంచేందుకు నూతన పోలీసింగ్ విధానాలకు శ్రీకారం చుట్టామని, చట్ట ప్రకారం కట్టుదిట్టంగా వ్యవహరిస్తామని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాలను సమర్థంగా నియంత్రిస్తామని, ముఖ్యంగా యువత పెడదారిలో పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ సతీష్ నేత, జే పరుశురాం, ఎం చంద్రశేఖర్, నాగరాజు, జే నరసింహ, వి లక్ష్మణ్, ఎం జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎస్సైలు ఇద్రిస్ అలీతో పాటు పోలీస్ సిబ్బంది కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైద్య చికిత్స కోసం 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఏల్ ఓ సి.ని అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తవ తెలంగాణా డైలీ న్యూస్** కంటోన్మెంట్ /.కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వార్డు 5 పరిధిలోని ఓల్డ్ గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన సుబ్రహ్మణ్యం సతీమణి శైలజ గారు అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పటల్ లో చేరారు .వైద్యులు ఆపరేషన్ చేయాలని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సంప్రదించి సహాయం చేయాలని కోరారు . స్పందించిన ఎమ్మెల్యే తన కార్యాలయం నుంచి ప్రభుత్వానికి దరఖాస్తు చేయించడంతో శైలజకు ప్రభుత్వం నుంచి 2 లక్షల 50 రూపాయల విలువైన ఏల్. ఓ. సి ముంజూరు అయింది శైలజ కు మంజూరు అయిన ఏల్ ఓ సీ.ని ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం తన కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసి వారు త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.

# కులం పేరుతో దూషించి హత్యాయత్నం -- నిందితునికి 10 ఏళ్ల జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధింపు కులం పేరుతో దూషిస్తే.. జైలు గోడలు లెక్కపెట్టాల్సిందే!

**వాస్తవ తెలంగాణ:**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17: బాధితుడి కోసం నిలిచిన చట్టం కుల దూషణ కేసులో కఠిన తీర్పునేరం చేసిన వారు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టంకేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన కామారెడ్డి పోలీసులను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐ పి ఎస్ అభినందించారు.పిర్యాదుదారుడు సర్కిల్ నాగరాజు, గా/శీ సాయిలు, వయసు 36 సంవత్సరాలు, కులం ఎస్సీ (మాదిగ), వృత్తి మున్సిపల్ వర్కర్, నివాసం కామారెడ్డి. గత మూడు సంవత్సరాలుగా తన అన్నయ్య సర్కిల్ చంద్రశేఖర్ (వయసు 39, ఎస్సీ--మాదిగ, లేబర్, హరిజనవాడ) మరియు షేక్ దావూద్ (గా/శీ బాబు, ఇంద్రనగర్ పరిచయం ఏర్పడి స్నేహితులుగా ఉన్నారు.తేదీ 08-02-2021 న మధ్యాహ్నం సుమారు 12.00 గంటల సమయంలో చంద్రశేఖర్ హరిజనవాడకు వెళుతుండగా, మార్గమధ్యంలో నిందితుడు షేక్ దావూద్ మందు తాగాలని ఒత్తిడి చేసి అజంపురా సెంటర్‌కు తీసుకెళ్లి డబ్బులు ఇవ్వమని అడిగాడు. డబ్బులు లేవని చెప్పినప్పటికీ, బాధితుడి వద్ద ఉన్న సుమారు రూ.1,500 గమనించి ఆ డబ్బులు బలవంతంగా గుంజుకొని, అనంతరం కులం పేరుతో దూషిస్తూ కంకర రాయితో తల మరియు ముఖంపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో గాయపడిన చంద్రశేఖర్‌ను వెంటనే గాంధీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. ఈ విషయమై ఫిర్యాదుదారుడు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులు, కాలనీవాసులు మరియు చుట్టుపక్కల వారిని విచారించి, సరైన సాక్ష్యాలను సేకరించి నిందితుడు షేక్ దావూద్ (గా/శీ బాబు, ఇంద్రనగర్) ను అరెస్టు చేసి, తదుపరి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు.కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం, కులం పేరుతో దూషించి హత్యాయత్నం నేరం రుజువవడంతో, నిజామాబాద్ సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ ( ఎస్సీ / ఎస్టీ కోర్టు) శ్రీ టి. శ్రీనివాస్ నిందితునికి పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో పోలీసు తరఫున వాదనలు వినిపించిన పీపీ శ్రీ ఆర్. దయాకర్ గౌడ్ గారిని, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి కామారెడ్డి ఎస్ఐ మధుసూదన్,



అప్పటి కామారెడ్డి డీఎస్పీలు శశాంక్ రెడ్డి, సోమనాథం, ప్రస్తుత కామారెడ్డి ఎస్‌హెచ్ఓ నరహరి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లు ఏఎస్ఐ రాజేశ్వర్, శ్రీనివాస్, సీడీఓ ఎస్. విజయ్ కుమార్ గార్లను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎ స్ అభినందించారు.

# బాల్కొండ జామ మస్జిద్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య



**వాస్తవ తెలంగాణ:** బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 17 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నిజమా మసీద్‌లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కమిటీ నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని, అనంతరం ఉపవాస విరమణ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి నిజామాబాద్ కు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి , బాల్కొండ ఎస్సై శైలంధర్, మైనారిటీ ప్రెసిడెంట్ మజారుద్దీన్ , వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ రియాజుద్దీన్ , సెక్రెటరీ ఎండి అక్బర్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అట్టహాసంగా ముగిసిన 'మల్లారెడ్డి కల్పన కప్'.. విజేతగా పిర్జాదిగూడ జట్టు!




**వాస్తవ తెలంగాణ:**ఘట్కేసర్ ప్రతినిధి/ మార్చి 17: మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం 8వ డివిజన్, కొర్రెముల వెంకటాద్రి కాలనీ సెంట్రల్ క్రికెట్ గ్రౌండ్ లో గత ఎనిమిది రోజులుగా సాగిన క్రికెట్ పండుగ మంగళవారం సాయంత్రంతో అట్టహాసంగా ముగిసింది. సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'మల్లారెడ్డి కల్పన కప్' టోర్నమెంట్ క్రీడాకారుల కేరింతల మధ్య ముగిసింది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి సతీమణి కల్పన 50వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ భారీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ మెగా టోర్నమెంట్‌లో మొత్తం 66 జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటాయి. వారం రోజులకు పైగా సాగిన ఈ పోటీల్లో ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. తుది పోరులో ఘట్కేసర్, పీర్జాదిగూడ పోటీ పడగా పెర్జాదిగూడ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రత్యర్థిపై విజయం సాధించి, ప్రతిష్టాత్మకమైన ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన భాగ్యనగర్ జట్టుకు ?1,11,111 నగదు పురస్కారం మరియు ట్రోఫీని అందజేశారు. ?ద్వితీయ బహుమతి: రన్నరప్‌గా నిలిచిన జట్టుకు ?55,555 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పోచారం వార్డు పరిధిలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు, క్రీడాభిమానులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రాందాస్ అగర్వాల్ జయంతి సందర్భంగా వైశ్య ఏక్తా దివాస్

## -వైశ్య సమాజానికి రాందాస్ అగర్వాల్ సేవలు ఎనలేని



**వాస్తవ తెలంగాణ:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17: వైశ్య రత్న,గొప్ప సామాజిక సేవకులు, ఆర్యవైశ్యుల ఐక్యత కోసం జీవితాంతం కృషి చేసిన శ్రీ రాందాస్ అగర్వాల్ జయంతి సందర్భంగా ఈ రోజు 10 దేశాల్లో నిర్వహిస్తున్న వైశ్య ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్యులను ఏకతాటి పైకి తీసుకు రావడం కోసం శ్రీ రాందాస్ అగర్వాల్ జీవితాంతం కృషి చేయడం జరిగిందని వారి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆర్యవైశ్యులు రాజకీయంగా సామాజికంగా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడం కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్యులందరినీ ఏకం చేయడం కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి వైశ్య సమాజాభివృద్ధికి ఎంతగానో పాటుపడడం జరిగిందని,వారి జయంతి సందర్భంగా గోశాలలో గోవులకు పశుగ్రాసాన్ని,దానాను అందజేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ కోశాధికారి కస్వ వెంకన్న ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ ఎల్లంకి సుదర్శన్ సభ్యులు మందుల రామచంద్రం,నిర్వాహకులు బచ్చు విజయ్ లు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు బోధించడం మానసిక ఉల్లాసం: విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్య



**సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం లోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సదాశివపేట విశ్రాంత మండల అధికారి అంజయ్య సందర్శించారు.పాఠశాల పరిసరాలను పరిశీలించారు.పాఠశాల అభివృదిని చూసి పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు.అనంతరం విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్దగా విని,కష్టపడి చదవాలనిసూచించారు.ఎటువంటి బయం లేకుండా త్వరలో జరిగే పరీక్షలు రాచి మంచి మార్కులను తెచ్చుకోవాలని కోరారు.పేద వారికి సహాయం చేసే స్థాయికి ఎదగాలని,తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులనుదీవించారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ సందర్భం గా పాఠశాల సిబ్బంది అంజయ్యనన్మానించారు.అనంతరం అంజయ్య విద్యార్థులకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు నవనీత విద్యార్థులుపాల్గొన్నారు.

# ఆర్ ఐ కలీం పై ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

## జగద్గిరిగుట్ట కొండపై వెలసిన దేవాలయాలపై ఆర్ ఐ కలీం కి కక్ష ఎందుకు?..



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**మంగళవారం కుత్బుల్లాపూర్ మండల ఆర్ ఐ కలీం కబ్జాదారులకు మద్దతుగా వ్యవహరిస్తూ, ధర్మంగా ఉన్న హిందూ దేవాలయాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై నిరసన చేయడం జరిగింది. కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ ఎమ్మార్వో కి, కుత్బుల్లాపూర్ బీజేపీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో, ఆర్ ఐ పై తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి , మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి , గరిగే శేఖర్ ముదిరాజ్ , సదానందం , బీజేపీ సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి , 126 డివిజన్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ గండి రాజ యాదవ్ , ప్రమోద్ జీ, అరుణ్ జీ, సోను సింగ్ , రాజేందర్ రెడ్డి , రమేష్ యాదవ్ , శ్రీహరి గుప్తా, శ్రీకాంత్ యాదవ్ , కుమార్ యాదవ్ , పరశురాం టెంపుల్ సభ్యులు, సహస్ర కాత్య వీరాంజనేయ స్వామి టెంపుల్ సభ్యులు, హిందూ ధర్మ రక్షక బంధువు రమేష్ గుప్తా మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి పీ హెచ్ సి వద్ద ఆశా వర్కర్ల నిరసన



నర్సాపూర్, **వాస్తవ తెలంగాణ:**/రెండు నెలల నుండి జీతాలు రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రెడ్డిపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద ఆశా వర్కర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల నుండి తమకు జీతాలు ఇవ్వకపోవడంతో ఎంతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.20 సంవత్సరాలుగా ఆరోగ్య సేవలు అందిస్తు ఎన్నో సేవలు చేస్తున్న ప్రభుత్వాలు మాత్రం ఆశ వర్కర్లను పట్టించుకోవడం లేదంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్న ఆశా వర్కర్ల బ్రతుకులు మారడం లేదంటూ తెలిపారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో తాము ముందున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఆశా వర్కర్ల పాత్ర కీలకమన్నారు. గత ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందని ఎంతో ఆశపడ్డామని, ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు తమ కోసం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఆశా వర్కర్ల గురించి ప్రభుత్వం మాట్లాడిన పాపాన పోలేదని తెలిపారు. 18వ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన 18 వట్టల వేతనం పెంచాలని ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లత,మంజుల, సంధ్య వెంకటలక్ష్మి, జ్యోతి, పరిజన, జ్యోతి, రేఖ ,రాణి తదితరులు పాల్గొన్నారు.


# సినిమా స్క్రీన్

# అందాల బాంధవి!

## గ్లామర్ షోకి సైఅంటున్న చిన్నది



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కొన్నేళ్ల క్రితం వచ్చిన 'మసూద' చిత్రం హారర్ ప్రియులను ఎంతగా భయపెట్టిందో మనందరికీ తెలిసిందే. ఆ సినిమాలో ఆత్మ ఆవహించిన 'నాజియా' పాత్రలో నటించి, తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను వణికించిన బాంధవి శ్రీధర్ గుర్తుంది కదా? చైల్డ్ ఆర్టిస్ట్‌గా 'మిస్టర్ పర్ఫెక్ట్', 'రామయ్యా వస్తావయ్యా' వంటి సినిమాలతో కెరీర్ మొదలు పెట్టిన ఈ హైదరాబాద్ అమ్మాయి, 'మసూద'తో ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించింది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు చూస్తుంటే, ఆ సినిమాలో భయపెట్టిన అమ్మాయేనా ఈమె అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అదిరే డ్రెస్సులో అదిరిపోయే పోజులిస్తూ, హీరోయిన్ మెటీరియల్‌లా మెరిసిపోతోంది బాంధవి. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ తన ఫిట్‌నెస్, గ్లామర్ ఫోటోలతో ఫాలోయింగ్‌ను పెంచుకుంటోంది. జిమ్ సెల్ఫీలతో పాటు లేటెస్ట్ ఫోటో షూట్‌లతో కుర్రకారును మాయ చేస్తోంది. 2024లో 'లైట్ హౌస్', అలాగే ఈ ఏడాది (2025)లో విడుదలైన 'జాట్' సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించి తనలోని యాక్షన్ కోణాన్ని కూడా చూపించింది. ప్రస్తుతం గ్లామర్ హీరోయిన్‌గా వెండితెరపై మెరవడానికి సిద్ధమవుతోంది.




# ఆస్కార్ వేదికపై ప్రియాంకా హొయలు

## వైటు గౌనులో మెరిసిన భామ

ప్రపంచ సినీ యవనికపై అత్యంత వైభవంగా జరిగిన 98వ అకాడమీ అవార్డుల (ఆస్కార్) వేడుకలో భారత్ గర్వించదగ్గ నటి, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా తనదైన ముద్ర వేశారు. హాలీవుడ్ ప్రముఖులతో నిండిన ఈ సభలో ఆమె మరోసారి ప్రెజెంటర్‌గా మెరిసి, అంతర్జాతీయ వేదికలపై తనకున్న తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకున్నారు. వైట్ గౌనులో వింటేజ్ లుక్ ఆస్కార్ వేడుక కోసం ప్రియాంక చోప్రా ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ 'డియోర్స రూపొందించిన స్ట్రాప్‌లెస్ వైట్ గౌనును ధరించారు. హాలీవుడ్ గోల్డెన్ ఎరా నాటి క్లాసిక్ లుక్‌ను గుర్తుకు తెచ్చేలా ఈ డ్రెస్ ఉంది. హై-స్లిట్, ఫెదర్ డీటెయిలింగ్‌తో ఉన్న ఈ గౌనుకు తోడుగా ప్రియాంక తన మెడలో భారీ డైమండ్ నెక్లెస్ ధరించారు. ప్రియాంక చోప్రా ధరించిన దుస్తులు మరియు ఆమె ప్రదర్శించిన హుందాతనం ఫ్యాషన్ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గతంలో కూడా పలుమార్లు ఆస్కార్ వేదికపై మెరిసిన ఆమె, ఈసారి అంతర్జాతీయ చిత్ర విభాగానికి అవార్డు అందించడం ద్వారా గ్లోబల్ సినిమాపై తనకున్న పట్టును మరోసారి నిరూపించుకున్నారు.

హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం "విశ్వనాథ్ & సన్స్" పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది . దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాత నాగవంశీ నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ సినిమాను సమర్పిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అది సోషల్ మీడియాలో మంచి స్పందనను అందుకుంటోంది. టీజర్‌ను పరిశీలిస్తే ఇది సాధారణ కమర్షియల్ సినిమా కాకుండా భావోద్వేగాలతో నిండిన స్పోర్ట్స్ డ్రామాగా ఉండబోతుందని అర్థమవుతోంది. ముఖ్యంగా ఓ షూటర్ స్పోర్ట్స్ పర్సన్ జీవితాన్ని, అతని కష్టాలు, విజయాలు, వ్యక్తిగత జీవితం చుట్టూ కథ నడుస్తున్నట్టు టీజర్‌లో చూపించారు.

ఇందులో హీరో పాత్రకు గాఢమైన భావోద్వేగాలు, జీవితంలో ఎదురైన పోరాటాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో సూర్యకు జంటగా యువనటి మమిత బైజు నటిస్తోంది. టీజర్‌లో వీరి మధ్య ఉండే ప్రేమకథ కూడా కథలో కీలక పాత్ర పోషించనున్నంది. ముఖ్యంగా హీరో 40 ఏళ్ల వయసులో ఎదుర్కొనే ప్రేమకథను దర్శకుడు చాలా హృద్యంగా చూపించబోతున్నట్టు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఈ అంశం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. టీజర్‌లో విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. షూటింగ్ రేంజ్‌లో జరిగే సన్నివేశాలు, స్పోర్ట్స్ నేపథ్యంతో రూపొందించిన సన్నివేశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. మేకర్స్ ఇప్పటికే ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు.




# సూర్యతో మమిత

## అతడికి 40.. ఆమెకు 20

- సరికొత్త ప్రేమ కథా చిత్రం
- ఆకట్టుకుంటున్న "విశ్వనాథ్ & సన్స్" టీజర్

# చూపుల్తోనే.. మాయచేస్తోంది

## సరికొత్త లుక్స్‌లో ఇస్మార్ట్ భామ



సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది హీరోయిన్ నభా నటేష్. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన ఇస్మార్ట్ శంకర్ మంచి హిట్ అందించింది. ఈ సినిమాతో ఇస్మార్ట్ బ్యూటీగా పేరు దక్కించుకుంది. 2022 తర్వాత మళ్లీ ఇండస్ట్రీలో కనిపించలేదు.. కారణం యాక్సిడెంట్.. ఈ యాక్సిడెంట్ తర్వాత కోలుకున్న ఈమె ఇప్పుడు మళ్లీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఏకంగా రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా మారింది. స్వయంభు, నాగబంధం చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్వరలో స్వయంభూ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో మరొకవైపు తన గ్లామర్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.. వైట్ అండ్ పింక్ కాంబినేషన్‌లో ఉన్న శారీ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. కొంటెగా కవ్విస్తూ తన చూపులతో మాయ చేసింది. విభిన్నమైన ఫోజులతో ఫోటోలను షేర్ చేసిన నభా నటేష్ అందానికి అభిమానులు ముగ్ధులవుతున్నారు. ఈమధ్య కాలంలో తన సినిమా ప్రమోషన్స్‌లో భాగంగానే ఇలా రోజుకొక గ్లామర్ ఫోటో షేర్ చేస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒకవైపు ఇలా గ్లామర్ ఫోటోలు.. మరొకవైపు సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ వదులుతూ మరింత పాపులారిటీ అందుకుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794